## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:266 | సోమవారం ఏప్రిల్ 28 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# నక్సలిజాన్ని మా ప్రభుత్వం

## శాంతిభద్రతల అంశంగా పరిగణించదు: రేవంత్



- మావోయిస్టులతో చర్చలు జరిపేలా కేంద్రాన్ని ఒప్పించాలని శాంతి చర్చల కమిటీ సీఎంను కోరింది.
- శాంతిచర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్ సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.
- నక్సలిజాన్ని సామాజిక సమస్యగా చూస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

హైదరాబాద్: మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డికి శాంతి చర్చల కమిటీ నేతలు విజ్ఞప్తి చేశారు. కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించాలని సీఎంను కోరారు. ఈ మేరకు శాంతిచర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్ సీఎంకు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి.. నక్సలిజాన్ని తమ ప్రభుత్వం సామాజిక కోణంలోనే చూస్తుందన్నారు. శాంతి భద్రతల అంశంగా పరిగణించదని చెప్పారు. నక్సల్స్‌తో చర్చలు జరిపిన అనుభవం జానారెడ్డికి ఉందన్నారు. ఈ అంశంపై జానారెడ్డి సలహాలు, సూచనలు తీసుకొని, మంత్రులతో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

# కేసీఆర్ కడుపులో విషం

## నింపుకొని మాట్లాడారు: పొంగులేటి

**భారాస అధినేత కేసీఆర్ మనసంతా విషంతో నిండిపోయిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.**



హైదరాబాద్: భారాస రజతోత్సవాల సందర్భంగా ఎల్కతుర్తిలో భారాస అధినేత కేసీఆర్ చేసిన ప్రసంగంపై రాష్ట్ర మంత్రులు మీడియాతో మాట్లాడారు. ఆయన తీరును తప్పుబట్టారు. కేసీఆర్ మనసంతా విషంతో నిండిపోయిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆయన ప్రసంగం మొత్తంలో కాంగ్రెస్‌ను విలన్‌లా చిత్రీకరించడం తప్ప ఇంకేమీ లేదని విమర్శించారు. మంచి సలహాలు, సూచనలు ఇస్తారేమోనని కేసీఆర్ ప్రసంగం విన్నామని, అందులో ఏమీ లేదని ఎద్దేవా చేశారు.

"గత సీఎం పరిపాలన వల్ల ధనిక రాష్ట్రం అప్పులపాలైంది. అప్పులున్నా.. ప్రజలకు సంక్షేమం అందిస్తున్నాం. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరిస్తున్నారా? కడుపంతా విషం నింపుకొని కేసీఆర్ మాట్లాడటం బాధ కలిగించింది. రెండుసార్లు భారాసకు అధికారం ఇస్తే.. ఎలా కొల్లగొట్టారో ప్రజలు గమనించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి.. మంచి సలహాలు ఇస్తారని ఎదురుచూశాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఐదారు పర్యాయాలు అసెంబ్లీ జరిగింది. కేవలం రెండుసార్లే కేసీఆర్ వచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి కూడా కేసీఆర్ వెళ్లలేదు. కేసీఆర్ దొర మాదిరిగా పరిపాలిస్తే.. మా ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలకు అందుబాటులో ఉంది. ప్రజలకు కాంగ్రెస్ అందిస్తున్న మంచి పాలన గురించి తట్టుకోలేక కేసీఆర్ విషం కక్కారు.

2లో

## కియా కారు ఇంజిన్ల చౌర్యం కేసులో పురోగతి



శ్రీ సత్యసాయి జిల్లాలో జరిగిన కియా కారు ఇంజిన్ల చౌర్యం కేసులో పురోగతి లభించింది.

2లో

# ప్రధాని పర్యటనపై

## సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష





- "మన అమరావతి-మన రాజధాని" నినాదంగా ప్రతి ఒక్కరు భావించాలని సూచించారు.
- కూటమి పార్టీల ప్రజాప్రతినిధులకు గురువారం టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆహ్వానం పలకనున్నారు.
- సభకు వచ్చే ప్రజలకు మజ్జిగ, మంచినీళ్లు వంటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.
- 5 లక్షల మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉందని అంచనా.
- భవిష్యత్ తరాల కోసం రాజధాని నిర్మాణాన్ని చేపడుతున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.
- విద్యార్థుల కోసం ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలని సూచించారు.

2లో




# పదేండ్లలో తెలంగాణను దగదగలాడించాం..

## అందరూ ఆశ్చర్యపోయేలా రాష్ట్రాన్ని నిర్మించుకున్నాం :

- తెలంగాణకు కాంగ్రెస్ విలన్ నంబర్ 1 అని కేసీఆర్ ఆరోపణ.
- 1956లో నెహ్రూ ఆంధ్రతో బలవంతంగా కలిపారని, 1969 ఉద్యమాన్ని కాంగ్రెస్ అణచివేసిందని విమర్శ.
- తొలుత పహల్గాం ఉగ్రదాడిలో మరణించినవారికి మౌనంగా నివాళి అర్పించారు.
- ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ఒక్కడినే పోరాడానని కేసీఆర్ స్పష్టం.
- ప్రజల ఆశీస్సులతో పదేళ్లపాటు అభివృద్ధి సాధించామని తెలిపారు.
- ప్రాజెక్టులు, సాగుభూమి, వైద్య కళాశాలలు పెంపు వంటి విజయాలను వివరించారు.
- రైతుల కోసం రైతుబంధు, రైతుబీమా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాల వివరాలు చెప్పారు.

2లో..

# పదేండ్లలో తెలంగాణను దగదగలాడించాం..

## అందరూ ఆశ్చర్యపోయేలా రాష్ట్రాన్ని నిర్మించుకున్నాం : కేసీఆర్

మొదటిపేజీ తరువాయి

హనుమకొండ: తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ విలన్ నంబర్ 1 అని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. 1956లో బలవంతంగా ఆంధ్రతో కలిపింది జవహర్‌లాల్ నెహ్రూ అయితే, 1969లో తెలంగాణ ఉద్యమం వస్తే.. మళ్లీ కాంగ్రెస్ పార్టీ నిరంకుశంగా అణచివేసిందని విమర్శించారు. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడైనా తెలంగాణకు మొదటి విలన్ కాంగ్రెస్ పార్టీయేనని వ్యాఖ్యానించారు. భారాస రజతోత్సవ వేడుకల సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొన్నారు. తొలుత జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా నిమిషం పాటు మౌనం పాటించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ... వలసవాదుల విషకౌగిలిలో నలిగిపోతున్న నా భూమికి విముక్తి కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ఒక్కడినే బయల్దేరానని అన్నారు. ఆ సమయంలో కొందరు వెటకారం చేశారని, అన్నింటినీ అధిగమించి పోరాడి తెలంగాణను సాధించానని చెప్పారు. ప్రజలు దీవిస్తే పదేళ్లపాటు ధగధగలాడే తెలంగాణను తయారు చేసుకున్నామన్నారు. "1969లో మూగబోయిన తెలంగాణ ఉద్యమానికి మళ్లీ జీవం పోశాను. కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసమైన జలదృశ్యం వేదికగా తెరాస ఆవిర్భావం జరిగింది. ఉద్యమ జెండాను దించితే నన్ను రాళ్లతో కొట్టి చంపమని ఆనాడు చెప్పాను. 60 ఏళ్ల సమైక్య పాలనలో తెలంగాణ ప్రజలు ఎన్ని బాధలు పడ్డారో నాకు తెలుసు. ఆనాడు కాంగ్రెస్, తెదేపాలో ఉన్న నేతలు పదవుల కోసం పెదాలు మూసుకొని కూర్చున్నారు. శాసనసభలో తెలంగాణ అనే పదమే ఉపయోగించవద్దని రూలింగ్ ఇచ్చారు. తెరాస ఏర్పాటు తర్వాత మలిదశ ఉద్యమం ఉద్ధృతమైంది. సాగరహారం, వంటావార్పు, సకలజనుల సమ్మె వంటి కార్యక్రమాలతో ఉద్యమాన్ని ఉద్ధృతం చేశాం.

సాధించుకున్న తెలంగాణలో ప్రజలు దీవించి పదేళ్లపాటు అవకాశమిస్తే.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాం. ప్రాజెక్టులు నిర్మించి సాగుభూమిని గణనీయంగా పెంచాం. మూడేళ్లలోనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించాం. అద్భుతమైన తెలంగాణను నిర్మించుకున్నాం. పంజాబ్‌ను తలదన్నేలా పంటలు పండే రాష్ట్రాన్ని నిర్మించుకున్నాం. షేర్‌షా కాలం నుంచి స్వాతంత్ర్యం వచ్చే వరకు రైతుల నుంచి ఎన్నో పన్నులు వసూలు చేశారు. వారి నుంచి పన్నులు వసూలు చేసిన వారే తప్ప.. వారికి మేలు చేసిన వాళ్లు లేరు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే పట్టించుకున్న నాథుడు లేడు.

### ఎన్నెన్నో పథకాలు అమలు చేశాం

రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు రైతుబంధు పథకం తీసుకొచ్చాను. రైతుబీమా అమలు చేసి రైతు కుటుంబాలను ఆదుకున్నాం. భారాస హయాంలో రైతుబంధు పథకం నిరాటంకంగా అమలైంది. వానాకాలం, యాసంగి పంటలకు సకాలంలో రైతుబంధు జమచేశాం. ఎన్నికల అజెండాలో చెప్పని ఎన్నో పథకాలను అమలు చేశాం. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కల్యాణలక్ష్మి, చేపల పెంపకం వంటివి అమలు చేశాం. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించి ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చేశాం. రాష్ట్రంలో




3 మాత్రమే ఉన్న వైద్య కళాశాలల సంఖ్యను 33కి పెంచాం.

### తెలంగాణకు ఏం బీమారి వచ్చింది?

ఎన్నో అద్భుతాలు సాధించుకున్న తెలంగాణకు ఇవాళ ఏం బీమారి వచ్చింది. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ముందు ఎన్నెన్నో చెప్పారు. దిల్లీ నుంచి వచ్చిన నకిలీ గాంధీలు ఎన్నో హామీలిచ్చారు. పింఛను రూ.2 వేలు ఉంటే కాంగ్రెసోళ్లు రూ.4 వేలు వేస్తామన్నారు. మేం రైతుబంధు రూ.10వేలు ఇస్తే.. రూ.15 వేలు ఇస్తామని కాంగ్రెస్ చెప్పింది. చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామన్నారు. రూ.2 లక్షల రుణమాఫీని ఒక్క సంతకంతో రద్దు చేస్తామని చెప్పారు. కల్యాణలక్ష్మి పథకంలో రూ.లక్షతోపాటు తులం బంగారం ఇస్తామన్నారు. ఇప్పటికీ పింఛన్లు పెరగలేదు, రుణమాఫీ పూర్తి కాలేదు. ఎన్నో మాటలు చెప్పి ప్రజలను ఏమార్చారు.

ఉచిత బస్సులు పెట్టి మహిళలు జుట్లు పట్టుకొని కొట్టుకునే పరిస్థితి తెచ్చారు. ప్రతి చెడు విషయానికి కేసీఆర్ కారణమని చెబుతున్నారు. మమ్మల్ని ఎవరూ నమ్మడం లేదు.. అప్పు పుడతలేదని దివాలా మాటలు మాట్లాడుతున్నారు. హామీల గురించి అడిగితే.. సంక్రాంతి, మార్చి అంటూ గడువులు చెబుతున్నారు. నా కళ్లముందే తెలంగాణ ఇలా అయిపోతుంటే దుఃఖం వస్తోంది. మళ్లీ కరెంట్ కోతలు, మోటార్లు కాలిపోయే రోజులు వచ్చాయి. కేసీఆర్ మంచిగా ఇచ్చిన కరెంట్‌కు ఇవాళ ఏమయిందని అడుగుతున్నాం. భూముల ధరలు ఎందుకు తగ్గాయి? నీళు ఎక్కడికి పోయాయి? వడ్లు కొనే దిక్కులేదు.. కల్లాల్లో రైతులు ఏడుస్తున్నారు. 2014కు ముందున్న పరిస్థితులు మళ్లీ వచ్చాయి" అని భారాస అధినేత కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

### ఇకపై బయటకు వస్తా.. ప్రజలన తరఫున పోరాడతా

" పాలన చేతకాక రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించారు. 80-90శాతం పూర్తయిన ప్రాజెక్టులను పూర్తి చేయకుండా పక్కన పెట్టారు. పేద మహిళల కోసం తీసుకువచ్చిన కేసీఆర్ కిట్ పథకం కూడా బంద్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కొన్నాళ్లు సమయం ఇవ్వాలని ఇన్నాళ్లు బయటకు రాలేదు. ఇప్పటి నుంచి బయటకి వస్తా.. అందరి తరఫున పోరాడతా. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి తెలివితో పని చేయాలి. ఎక్కడ పోగొట్టుకున్నామో మళ్లీ అక్కడే సాధించాలి. మాట్లాడితే భారాసపై నిందలు వేస్తున్నారు. భూములు అమ్మొచ్చు.. అభివృద్ధి చేయొచ్చు కానీ, ఏది అమ్మాలో విచక్షణ ఉండాలి. ఎక్కడైనా యూనివర్సిటీ భూములు అమ్ముతారా?" అని కేసీఆర్ ప్రశ్నించారు.

### రాజీవ్ ఆరోగ్యశ్రీని కొనసాగించా

"ఎవరు తెచ్చినా.. బాగున్న పథకాన్ని కొనసాగించాలని నేను ఆనాడే చెప్పాను. వైఎస్ఆర్ తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ పథకాన్ని నేను రద్దు చేయలేదు. పేరు మార్చకుండా ఆ పథకాన్ని కొనసాగించాను. ప్రభుత్వాన్ని సామాజిక మాధ్యమాల్లో ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వారిపై పోలీసులు కేసులు పెడుతున్నారు. పోలీసులకు చెబుతున్నా.. డైరీల్లో రాసుకోండి.. మళ్లీ వచ్చేది భారాస ప్రభుత్వమే. భారాస ప్రభుత్వాన్ని ఆపడం ఎవరి తరమూ కాదు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా..భారాస ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరు. కార్యకర్తలకు భారాస లీగల్‌సెల్ అండగా ఉంటుంది. ఈ ప్రభుత్వం అన్ని విషయాల్లో విఫలమైంది. 20-30శాతం కమీషన్లు తీసుకుంటూ సంచులు మోస్తోంది. అసెంబ్లీకి రావాలని నాకు సవాల్ విసురుతున్నారు. పిల్లలు అడిగితేనే చెప్పే దిక్కులేదు.. నేను కావాలా? కమీషన్ల గురించి అసెంబ్లీలో హరీశ్‌రావు ప్రశ్నిస్తే.. భుజాలు తడుముకుంటున్నారు.

### ఆపరేషన్ కగార్ ఆపేయాలి

భాజపా వైఖరి అంతా భ్రమమానం..భజగోవిందం. శుష్క ప్రియాలు.. శూన్య హస్తాలు. ఆపరేషన్ కగార్ అనే పేరుతో ఛత్తీస్‌గఢ్‌లో గిరిజనులు, యువతను ఊచకోత కోస్తున్నారు. చర్చలకు పిలవాలని నక్సలైట్లు కోరుతున్నారు. వాళ్ల విజ్ఞప్తి మేరకు నక్సలైట్లను చర్చలకు పిలవాలి. బలగాలు ఉన్నాయని అందర్నీ చంపుతూ వెళ్తే.. ప్రజాస్వామ్యం అనిపించుకోదు. ఆపరేషన్ కగార్ తక్షణమే నిలిపివేయండి. ఆపరేషన్ కగార్ ఆపాలని తీర్మానం చేసి దిల్లీకి పంపుదాం" అని కేసీఆర్ అన్నారు.

# ప్రధాని పర్యటనపై

## సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

అమరావతి: ప్రధాని మోదీ అమరావతి పర్యటన ఏర్పాట్లపై మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రధాన వేదిక, పార్కింగ్ సహా వివిధ ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. 'మన అమరావతి- మన రాజధాని' ప్రతి ఒక్కరి నినాదం కావాలన్నారు. కూటమి పార్టీల ప్రజాప్రతినిధులకు టెలీకాన్ఫరెన్స్ ద్వారా సీఎం గురువారం ఆహ్వానం పలకనున్నారు. మరోవైపు సభకు వచ్చే ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సీఎం ఆదేశించారు. వేసవి దృష్ట్యా మజ్జిగ, మంచినీళ్లు పంపిణీ చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమానికి 5 లక్షల మంది వచ్చే అవకాశముందని సీఎం చెప్పారు. భవిష్యత్ తరాల కోసం రాజధాని నిర్మాణం చేపడుతున్నామన్న ఆయన.. అమరావతి నిర్మాణ పునఃప్రారంభంలో విద్యార్థులను భాగస్వాములను చేయాలన్నారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా గ్యాలరీ ఏర్పాటు చేయాలన్నారు. మే 2న అమరావతిలో రూ.లక్ష కోట్లకు పైగా విలువైన వివిధ ప్రాజెక్టులను ప్రధాని మోదీతో శంకుస్థాపన చేయించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. రాజధాని అమరావతిలో పనుల పునఃప్రారంభానికి సూచికగా ప్రధాని మోదీ పైలాన్ ఆవిష్కరించనున్నారు. వెలగపూడి సచివాలయం వెనుక 250 ఎకరాలకుపైగా విస్తీర్ణంలో రాజధాని పనుల పునః ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాని సభ కోసం మూడు వేదికలు సిద్ధం చేస్తున్నారు.

# కియా కారు ఇంజిన్ల చౌర్యం కేసులో పురోగతి

మొదటిపేజీ తరువాయి



పెనుకొండ: శ్రీ సత్యసాయి జిల్లాలో జరిగిన కియా కారు ఇంజిన్ల చౌర్యం కేసులో పురోగతి లభించింది. పరిశ్రమ నుంచి ఇంజిన్లు తరలించిన లారీలను గుర్తించారు. తమిళనాడులో ఐదు లారీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కారు ఇంజిన్లు చోరీ చేసిన ముఠా కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు.

శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలోని కియా పరిశ్రమ లో పెద్ద ఎత్తున కారు ఇంజిన్లు మాయమయ్యాయి. 900 ఇంజిన్లు కనిపించడం లేదంటూ కియా యాజమాన్యం మార్చి 19న పోలీసులకు ఫిర్యాదు చేసింది. విచారణ కోసం ప్రత్యేక బృందాన్ని పోలీసు ఉన్నతాధికారులు నియమించారు.

# కేసీఆర్ కడుపులో విషం

## నింపుకొని మాట్లాడారు: పొంగులేటి

మొదటిపేజీ తరువాయి



గతంలో వరి వేస్తే ఉరి అని చెప్పి.. కేసీఆర్ మాత్రం 150 ఎకరాల్లో వరి వేశారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు కేసీఆర్ మాట్లాడుతున్నారు. గత భారాస ప్రభుత్వం కాంట్రాక్టర్లకు రూ.82 వేల కోట్లు బకాయిలు పెట్టింది. సర్పంచులకు కాంగ్రెస్ బకాయిలు పెట్టిందని కేసీఆర్ అంటున్నారు. మా ప్రభుత్వం వచ్చాక సర్పంచులే లేరు. మా ప్రభుత్వంలో సర్పంచులు ఒక్క రూపాయి పని కూడా చేయలేదు. అధికారంలోకి రావాలని కేసీఆర్ పగటికలలు కంటున్నారు. భారాస సభకు ఆటంకాలు సృష్టించామని కేసీఆర్ ఆరోపించారు. సభకు అసలు ఆటంకం సృష్టించలేదు.. మేం ఇబ్బంది పెట్టి ఉంటే సభ జరిగేదా? ఆ పార్టీ నేతలు అడిగినన్ని బస్సులను సభకు పంపాం. గత సీఎం పరిపాలన వల్ల ధనిక రాష్ట్రం అప్పులపాలైంది.

యూనివర్సిటీ ఆస్తులు అమ్ముతున్నామని కేసీఆర్ ఆరోపించారు. అసలు యూనివర్సిటీ ఆస్తులను మేం ఎక్కడ విక్రయించాము? ఈ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తోంది. కేసీఆర్ తెచ్చిన ధరణిలో ఎన్ని కుంభకోణాలు జరిగాయో అందరికీ తెలుసు. 'ధరణి' గురించి కేసీఆర్ ఎందుకు ప్రస్తావించలేదు. ఈ ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సన్నబియ్యం గురించి ఎందుకు మాట్లాడలేదు? కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలో 8వ అద్భుతం అని చెప్పుకొన్నారు. కానీ, ఇవాళ ఆ ప్రాజెక్టు పనికిరాదని జాతీయ డ్యామ్ సేఫ్టీ కమిటీ నివేదిక ఇచ్చింది. ఏ అంశంపై ఎప్పుడు అసెంబ్లీ పెట్టమంటారో కేసీఆర్ చెప్పాలి. కేసీఆర్ చెప్పిన అంశంపై అసెంబ్లీ చర్చకు మేం సిద్ధం.

భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని బీసీ నేతకు ఇవ్వాలి. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని ఉద్యమం రోజుల్లో చెప్పారు. అది ఎలాగూ చేయలేదు.. కనీసం ప్రతిపక్ష నేత హోదాను అయినా దళితుడికి ఇవ్వొచ్చు కదా..! కేసీఆర్ పగటి కలలను తెలంగాణ ప్రజలు నిజం కానివ్వరు. ఆయన పడగొడితే పడిపోవడానికి ఇది బొమ్మరిల్లు కాదు. మళ్లీ సీఎం అవుతానని భ్రమపడుతూ.. ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారు" అని పొంగులేటి అన్నారు.

అధికారం పోయిందని అక్కసు: సీతక్క

అధికారం పోయిందనే అక్కసును కేసీఆర్ వెళ్లగక్కారని మంత్రి సీతక్క విమర్శించారు. అధికారం పోయిన తర్వాత ఆయన కుటుంబంలో చీలికలు వస్తున్నాయని బాధపడుతున్నారు తప్ప.. ప్రజల కోసం కాదని అన్నారు. "కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లోనే 59 వేల ఉద్యోగాలు ఇచ్చింది. పార్టీ రజతోత్సవ వేళ ఎవరైనా పార్టీ త్యాగాలు, గొప్పదనాలు చెప్పుకొంటారు. కానీ, కేసీఆర్ మాత్రం కాంగ్రెస్‌ను విమర్శించేందుకే సభ పెట్టారు. పేద మహిళల కోసం ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పిస్తే.. వారిని అవమానిస్తున్నారు. కేసీఆర్ అంతదారుణంగా పోలీసు వ్యవస్థను ఇంకెవరూ వాడుకోలేదు. అధికారంలో ఉన్నన్ని రోజులూ పోలీసులను తన ఫామ్‌హౌజ్ వద్ద కాపలా ఉంచారు. ప్రజలు నిరసన తెలిపే అవకాశం లేకుండా ఇందిరాపార్క్ వద్ద ధర్నాచౌక్ మూసివేయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెరిపించిన ధర్నాచౌక్ వద్ద ఆయన కుమార్తె ధర్నాలు చేస్తున్నారు. అసెంబ్లీలో మాట్లాడే సమస్యలను ఉత్తికబుర్లని అవమానించారు. అలాంటి వ్యక్తికి మళ్లీ అసెంబ్లీలో అడుగు పెట్టే నైతిక హక్కు ఉందా?" అని సీతక్క ప్రశ్నించారు.

# తెలంగాణ కొత్త సీఎస్‌గా రామకృష్ణారావు..



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును నియమించింది. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఈ నెల 30 పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కొత్త సీఎస్ నియామకంపై గత కొంత కాలంగా ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేసింది. సీనియారిటీ జాబితా ప్రకారం.. రామకృష్ణారావుతోపాటు ఆరుగురు అధికారులు రేసులో నిలిచారు. వారందరి పేర్లను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం సమర్థత, అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావును సీఎస్‌గా నియమించాలని నిర్ణయించింది. ఈయన 2014 నుంచి ఆర్థికశాఖ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఆర్థికపరమైన నిర్ణయాలు తీసుకోవడం, కేంద్ర నుంచి నిధులు రాబట్టడంలో కీలకంగా వ్యవహరించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, ఇతర అవసరాల దృష్ట్యా ఆయన్ని సీఎస్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

మరోవైపు, రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

గుడ్ గవర్నెన్స్ వైస్ ఛైర్మన్ - శశాంక్ గోయల్
ఇండస్ట్రీ, ఇన్వెస్ట్‌మెంట్ సెల్ సీఈవో- జయేశ్ రంజన్
పరిశ్రమలు, వాణిజ్యం ప్రత్యేక ముఖ్యకార్యదర్శి- సంజయ్ కుమార్
ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీ - స్మితా సబర్వాల్
కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ - దానకిశోర్
పట్టణాభివృద్ధి ముఖ్యకార్యదర్శి (హెచ్‌ఎండీఏ వెలుపల)- టీకే శ్రీదేవి
పట్టణాభివృద్ధి కార్యదర్శి (హెచ్‌ఎండీఏ పరిధి) - ఇలంబర్తి
జీహెచ్‌ఎంసీ కమిషనర్ - ఆర్వీ కర్ణన్
ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ - కె.శశాంక
జెన్‌కో సీఎండీ - ఎస్. హరీశ్
రాష్ట్రమానవ హక్కుల కమిషన్ సెక్రటరీ, సీఈవో - నిఖిల
ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ - సంగీతం సత్యనారాయణ
దేవాదాయశాఖ డైరెక్టర్, యాదగిరిగుట్ట ఈవో - ఎస్. వెంకటరావు
సెర్ప్ అదనపు సీఈవో - పి. కాత్యాయనీదేవి
ఇండస్ట్రీ, ఇన్వెస్టిమెంట్ సెల్ అదనపు సీఈవో - ఈవీ నర్సింహారెడ్డి
జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ - హేమంత్‌సహదేవ్ రావు
టీజీఎంఎస్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్ - ఫణీంద్రారెడ్డి
పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ కమిషనర్ - కధిరవన్
హైదరాబాద్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) - విద్యాసాగర్
హెచ్‌ఎండీఏ సెక్రటరీ - ఉపేందర్ రెడ్డి

# కొడంగల్‌లో రెండు కార్లు ఢీ.. ముగ్గురి మృతి



కొడంగల్: వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఐనన్‌పల్లి వద్ద రెండు కార్లు ఢీ కొని ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కర్ణాటకలోని గనుగాపూర్‌లోని దత్తాత్రేయ స్వామి ఆలయానికి కారులో బయలుదేరి వెళ్లారు. దర్శనానంతరం తిరిగి వస్తుండగా.. చిట్లపల్లి-యాలమద్ది గ్రామాల మధ్య జాతీయ రహదారిపై బొలెరో వాహనం ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలను కొండగల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## కర్రెగుట్టల్లో భారీ సొరంగం.. జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు

చర్ల: ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దు కర్రెగుట్టల్లో ఆరోరోజూ భద్రతా దళాల కూంబింగ్ కొనసాగుతోంది. మావోయిస్టుల కోసం ఇక్కడి అడవుల్లో ముమ్మరంగా గాలింపు చేపట్టారు. కర్రెగుట్టలను అన్నివైపుల నుంచి చుట్టుముట్టారు. ఈక్రమంలో భద్రతా బలగాలు భారీ సొరంగాన్ని గుర్తించాయి. వెయ్యి మంది తలదాచుకునేందుకు వీలుగా దీని నిర్మాణం ఉంది. లోపల పెద్ద మైదానంతో విశాలంగా ఉన్న సొరంగాన్ని గుర్తించారు. ఇందులో నీటి వసతి, ఇతర సౌకర్యాలున్నట్లు సమాచారం. కొన్ని నెలల పాటు మావోయిస్టులు ఈ సొరంగంలోనే ఉన్నట్లు భద్రతా బలగాలు గుర్తించారు. కొండల్లో పెద్ద సంఖ్యలో ఉన్న మావోయిస్టులు కూడా డీహైడ్రేషన్‌కు గురయ్యారని, వారి పరిస్థితి విషమంగా మారుతోందని భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. మరోవైపు నిరంతరం జరుగుతున్న ఈ ఆపరేషన్ కారణంగా మావోయిస్టులు ఇప్పుడు ఆహారం కోసం ఇబ్బందులు పడుతూ ఉండొచ్చని చెబుతున్నారు. మావోయిస్టులు ప్రస్తుతం దాక్కున్న అన్ని కొండలను చుట్టుముట్టే వరకు ఈ ఆపరేషన్ కొనసాగించాలని ప్రభుత్వం, భద్రతా బలగాలు భావిస్తున్నాయి.

# అక్రమ కేసులతో జర్నలిస్టుల గొంతును ఆపలేరు

- న్యాయమూర్తి రిమాండ్ ను రిటర్న్ చేయడంతో తప్పుడు కేసు న్యాయస్థానం ముందు నీరు కారిపోయింది
- చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికే అక్రమ కేసు
- ప్రతిభ కలిగిన జర్నలిస్టులను గౌరవించడమే కాదు, ఆపదలోనూ అండగా ఉంటాం
- జుక్కల్ ఎమ్మెల్యే పై పిసిసి ప్రెసిడెంట్ కు ఫిర్యాదు చేస్తాం
- తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గజ్జల శ్రీనివాస్
- ఉత్తమ జర్నలిస్టు మేనం శ్యామ్ కు సంఘీభావం తెలిపిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం




**జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 27, హైదరాబాద్ :** చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు అక్రమ కేసులతో జర్నలిస్టుల గొంతును ఆపలేరు. ప్రతిభ కలిగిన జర్నలిస్టులను గౌరవించడమే కాదు ఆపదలో ఉన్నప్పుడు కూడా అండగా ఉంటామని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గజ్జల శ్రీనివాస్ స్పష్టం చేశారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు ఆదేశాల మేరకు శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలోని జర్నలిస్టుల ప్రతిభ ను గుర్తించి వారికి ఇటీవల ఉగాది పురస్కారాలు అందజేశామని గుర్తుచేశారు. బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధులు తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ప్రశ్నించే జర్నలిస్టులను భయపెట్టడం, అక్రమ కేసులతో ఇబ్బందులకు గురిచేయడం మంచి సంప్రదాయం కాదన్నారు. సామాన్యుల బాధలను తెలుసుకోవడం, నిజానిజాలను విశ్లేషించుకోవడం, వార్తగా అందించడం, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి ప్రయత్నం చేయడం జర్నలిస్టుల కనీస విధిధర్మం. ప్రచురించిన వార్తలో ఆరోపణలు ఉంటే ఖండించవచ్చు. కక్ష పూరితంగా ఉంటే కేసులు పెట్టొచ్చు. కానీ వార్త ప్రచురణ కాకముందే విషయం తెలుసుకుని, తమ రాజకీయ భవిష్యత్తు అంధకారం అవుతుందని భయపడి, అధికారాన్ని ఉపయోగించి జర్నలిస్టు పై అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇటువంటి చర్యల ద్వారా సమాజానికి ఏమి నేర్పుతున్నారో ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. శాసన వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, సమాచార వ్యవస్థ, కార్యనిర్వహక వ్యవస్థ ఈ నాలుగు వ్యవస్థలు సవ్యంగా ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం ఫరిడవిల్లుతుందన్నారు. వ్యవస్థలను ప్రశ్నించే అవకాశం ఉన్న మీడియాను అధికారంలో ఉన్నామని రెచ్చిపోతే, నిఖార్సైన జర్నలిస్టుల గొంతు గర్జిస్తుందన్నారు. న్యాయమూర్తి రిమాండ్ ను రిటర్న్ చేయడంతో తప్పుడు కేసులు న్యాయస్థానం ముందు నీరు కారిపోయాయని, ఉత్తమ జర్నలిస్టుకు న్యాయం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. ఎవరో చెప్పిన మాటలతో తప్పుడు కేసులు పెట్టిన అధికారుల సమస్యలు కూడా ప్రభుత్వానికి తెలియజెప్పేది జర్నలిస్టులే అన్నది గుర్తుంచుకోవాలన్నారు. పరిశోధనాత్మక జర్నలిజం విభాగంలో ఉత్తమ జర్నలిస్టుగా పురస్కారం అందుకున్న మేనం శ్యామ్ కు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇటువంటి అక్రమ కేసులకు భయపడేది లేదు. చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి జర్నలిస్టుల పైన అక్రమ కేసులు పెట్టడం ఒక బాధ్యతాయుతమైన ఎమ్మెల్యే కు సరైన పద్ధతి కాదన్నారు. తనను ఆర్థికంగా, శారీరకంగా మోసం చేసినట్లు బాధిత మహిళ అనేక ఆరోపణలను చేసింది. ఆ ఆరోపణలు నిజమా కాదా అని నిర్ధారించుకునేందుకు ఎమ్మెల్యే ను తన అనుమతి తోనే కలిసి జర్నలిస్టు శ్యామ్ అడిగారని తెలిపారు. ఈ విషయం ఎక్కడ బయటపడితే తన బండారం బయటపడుతుందని గమనించిన ఎమ్మెల్యే మేనం శ్యామ్ పై అక్రమ కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆరోపించారు. శ్యామ్ రాష్ట్రవ్యాప్తంగా తెలిసిన వ్యక్తి. పేద ప్రజల గొంతు కై తను సొంత ఛానల్ ప్రజా వాయిస్ పెట్టుకుని ముందుకు వెళ్తుంటే ఓర్వలేని కొంతమంది కుట్రలు చేసి కుట్రపూరితంగా కేసులో ఇరికించారని ఆరోపించారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను, అక్రమ కేసులను నివారించేందుకు మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని గజ్జల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలి కరుణాకర్, కోశాధికారి కంచుకుంట్ల ప్రకాష్, సంయుక్త కార్యదర్శి గడ్డం సత్యనారాయణ తదితరులు కోరారు.

## అప్పుల బాధతో వెల్దుర్తి లో రైతు ఆత్మహత్య



**జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 27, పల్నాడు జిల్లా, వెల్దుర్తి**
వేసిన పంటలు విఫలమవడంతో 25లక్షల అప్పుల భారం తట్టుకోలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని మండల కేంద్రమైన వెల్దుర్తి లో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. వెల్దుర్తి గ్రామానికి చెందిన రైతు వీరారెడ్డి వేసిన పంటలు విఫలమవడంతో కుటుంబ బాధ్యతల ఒత్తిడి లో నిస్సాహాయుడై, చివరకు ప్రాణాలు విడిచాడు. మృతునికి భార్య, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. రైతు ఆత్మహత్య గ్రామస్తులను తీవ్రంగా దు:ఖపెట్టింది. రైతు తీసుకున్న ఈ దురదృష్టకరమైన నిర్ణయం జిల్లాలో కలవరం రేపింది.

## పోతోలపల్లిలో 2.30 లక్షలతో నిర్మించిన మినీ గోకులాన్ని ప్రారంభించిన మంత్రి మండిపల్లి



**సంబేపల్లి, సముద్రం న్యూస్ ఏప్రిల్ 27:-** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఆదివారం సంబేపల్లె మండలం, పోతోలపల్లిలో 2.30 లక్షలతో నిర్మించిన మినీ గోకులాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రివర్యులు పోతోలపల్లిలో నివాసం ఉంటున్న ఎర్రగుడి రామ్మోహన్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి వెళ్లారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అన్నపగారిగారిపల్లెలో 8, లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించిన మంత్రి



**సంబేపల్లి, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 27:-** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం సంబేపల్లి మండలం, అన్నపగారిపల్లెలో 8, లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రాయచోటి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు ఏర్పాటు చేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా సంబేపల్లి మండలం, అన్నపగారిపల్లెలో 8, లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పురస్కార అవార్డుల నమోదు ఇక రెండు రోజులు మాత్రమే




**ముక్కా వారి పల్లి జనసముద్రం, న్యూస్ ఏప్రిల్ 27**
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోదూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం చెన్నై ట హైదరాబాద్ జాతీయ ప్రధాన రహదారి తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలోని ప్రభుత్వ కెనరా బ్యాంక్ ప్రక్కన జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి సౌజన్యంలో అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం నందు మే డే సందర్భంగా మే నెల ఒకట,వ తారీఖున ఉదయం 10:00 నుండి జాతీయ సేవా పురస్కార అవార్డుల ప్రధానం జరుగుతుందని ఈ అవకాశాన్ని అన్ని రంగాల వారు ఎన్నో రకాల కలలు నైపుణ్యాలు కలిగిన ప్రతి ఒక్కరు వర్గం వర్ణం ప్రాంతం తేడా లేకుండా అన్ని ప్రాంతాల వారు అన్ని వర్గాల వారు అన్ని రకాల కలలు కలిగిన వారి కళలను గుర్తించి మంచి ప్రత్యేక గౌరవం దక్కే విధంగా జాతీయ సేవా పురస్కార అవార్డు అందుకొనుటకు గొప్ప అవకాశం కలదు 30-4 -25 ఉదయం 10 గంటల వరకు మాత్రమే నమోదుకు అవకాశం కలదు ఇలాంటి గొప్ప అవకాశాన్ని ప్రతి ఒక్కరు వారు ప్రత్యేక గౌరవం కు అర్హులుగా అవార్డులు మరియు ప్రశంస పత్రాలు మరియు సన్మాన కార్యక్రమం ఉంటుంది ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ప్రత్యేక గుర్తింపు కొరకు సద్వినియోగం చేసుకోగలరని జే.ఏ.సీ, ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి సేవా బృందం, జీవనజ్యోతి ఆనంద నిలయం అంతర్జాతీయ సేవా ట్రస్ట్, ఏ.పీ .పి.టి.డి. డి ఇ ఏ. జే ఏ సీ ఐక్య బృందాలు ప్రత్యేకంగా తెలిపారు సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ 9703105755, 9030068619, 8501005384, 94408833354.

## ఉచిత కంటి శుక్లముల వైద్య శిబిరం ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ జివి .



**పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 27.**
వినుకొండ పట్టణం గంగినేని కళ్యాణ మండపంలో శంకర కంటి ఆసుపత్రి (పెదకాకాని), జిల్లా అంధత్వ నివారణ సంస్థ (గుంటూరు), మరియు శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శు క్లముల వైద్య శిబిరాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ జివి ఆంజనేయులు ప్రారంభించారు. చీఫ్ విప్ జివి మాట్లాడుతూ అంధత్వ నివారణకు ఇటువంటి శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.ఈ వైద్య శిబిరంలో అర్హులైన వారికి ఉచితంగా కంటి శుక్లాల శస్త్రచికిత్సలు ( ఇంప్లాంటేషన్‌తో సహా) నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# బోనమల గ్రామంలో నీటి సమస్యకు చర్యలు

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**చిన్నమండెం, జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 27:-**
చిన్నమండెం మండలం,బోనమల కప్పు ప్రజల కోరిక మేరకు ఆ గ్రామంలో శాశ్వత నీటి సమస్యకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం చిన్నమండెం మండలంలో పర్యటించిన మంత్రివర్యులకు బోనమల గ్రామ ప్రజలు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ....బోనమల గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామానికి శాశ్వత నీటి సమస్య పరిష్కరించి గ్రామంలో కావలసిన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని వారికి హామీ ఇచ్చారు. దీంతో బోనముల గ్రామ ప్రజలు మంత్రివర్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఏపీ ఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నీ కలిసిన టీడీపీ బృందం



**జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 27, మాచర్ల**
మచిలీపట్నంలో మాజీ ఎంపీ, మరియు ఏపీ ఏస్ ఆర్టీసీ ఛైర్మన్ 'కొనకళ్ళ నారాయణ'ని పల్నాడు జిల్లా మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, టీడీపీ నాయకులు మద్దిగపు చిన్న వెంకట్రామిరెడ్డి, టీడీపీ మాచర్ల టౌన్ అధ్యక్షులు కొమెర దుర్గారావు, పంగులూరు అంజయ్య, బండ్ల శ్రీను, షేక్ మోసీన్, మహిళా కార్యకర్తలు మరియు వార్డు కౌన్సిలర్స్ శనివారం మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది.

## టైటిల్... రాజగోపురం శంకుస్థాపన మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనండి : దేవాలయ కమిటీ పిలుపు



**జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 27, బాలాజీ నగర్, పీఏ పల్లి మండలంబీ**
స్వస్తిశ్రీ చాంద్రమానేన విశ్వావసు నామ సంవత్సరం వైశాఖ శుద్ధ తదియ 30.4.2025 బుధవారం రోజున ఉదయం 7 గంటల 24 నిమిషాలకు రోహిణి నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశమున నల్గొండ జిల్లా పీఏపల్లి మండలంలోని బాలాజీ నగర్ గ్రామంలో వెలసియున్న కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి దేవాలయ రాజగోపురం శంకుస్థాపన మహోత్సవం జరుగును. కావున భక్త మహాశయులు, గ్రామవాసులు అందరూ కలిసి ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయం చేయగలరని దేవాలయ కమిటీ కోరడమైనది.

## టైటల్::సహచరుడుగా ప్రజలతో కలిసి పనిచేస్తాను: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాములి



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఏప్రిల్.27.**
ఏడో వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే....తమ సమస్యలను ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చిన ప్రజలు....నేను నాయకుడిగా... సేవకుడిగా రాలేదనీ, ప్రజలకు సహచరుడిగా వచ్చాననీ... గుడివాడ అభివృద్ధికి వారితో కలిసి పనిచేస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.గుడివాడ ఏడో వార్డులో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదివారం 'మీకోసం మీ వెనిగండ్ల ' ఉదయపు పర్యటన నిర్వహించారు. వార్డులోని కొత్తపేట పరిసర ప్రాంతాలకు ద్విచక్ర వాహనంపై వెళ్లిన ఎమ్మెల్యే రాము స్థానిక ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దృష్టికి స్థానికులు సమస్యలను తీసుకొచ్చారు. స్థానికంగా రోడ్లు, డ్రైనేజీ సమస్యలను ప్రజలు ఎమ్మెల్యేకు తెలపడంతో.... సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడారు..... కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి గుడివాడలో ప్రజా సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామన్నారు. దశాబ్దాలుగా సమస్యలను పట్టించుకునే వారే లేకపోవడంతో.... గుడివాడలో భారీ అగాధం మాదిరి సమస్యలు నెలకొన్నాయన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ సహకారంతో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. రాష్ట్రం నుండే కాకుండా కేంద్రం నుండి కూడా నిధులు సాధించేందుకు శక్తివంచన లేకుండా అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నామన్నారు. గుడివాడ అభివృద్ధిలో ప్రజలందరూ కూడా భాగస్వామ్యులు కావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏడో వార్డు కూటమి పార్టీల నాయకులు కునుకు మోహన్, ఏడుకొండలు, పెద్ది కిషోర్, మంగరాజు, స్థానిక ప్రజలు, యువత పాల్గొన్నారు.

## పాకిస్థానీయు లు తక్షణమే వెళ్లిపోవాలి: ఏపీ ప్రభుత్వం



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 27.**
ఏపీలో ఉన్న 21 మంది పాకిస్థానీయులకు ప్రభుత్వం నోటీసులు ఇచ్చింది. తక్షణమే వెళ్లిపోవాలని ఆదేశించింది. వీరిలో ఆరుగురు మెడికల్ వీసా హోల్డర్లు కాగా వారికి 2 రోజులు గడువు విధించింది. అటు పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో తిరుపతిలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. దేశం నలుమూలల నుంచి భక్తులు వస్తుండటంతో ఆలయాల పరిసరాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, విశ్రాంతి గృహాల్లో విస్తృతంగా సోదాలు నిర్వహిస్తున్నారు..

# పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి

- 27.60 లక్షలతో నిర్మించిన మినీ గోకులాలను ప్రారంభించిన మంత్రి
- రైతులు మినీ గోకులాలను సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**సంబేపల్లి, జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 27:-** పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సంబేపల్లి మండలం, నాగిరెడ్డి గారిపల్లెలో 27.60 లక్షలతో నిర్మించిన మినీ గోకులాలను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గారు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పాడి రైతులకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి ప్రతి గ్రామానికి మినీ గోకులాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. సంబేపల్లి మండలంలోని నాగిరెడ్డిగారిపల్లెకు 12 మినీ గోకులాలు మంజూరు చేసి పూర్తి చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క మినీ గోకులానికి 2.30 లక్షల వ్యయంతో నిర్మించడం జరిగిందన్నారు. పాడి రైతులకు తమ పశు వులు ఎండకు, వాన బారిన పడకుండా మినీ గోకులాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. రైతులందరూ పాడి రైతులకు అందించే సబ్సిడీలను సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం మంత్రివర్యులు నారాయణరెడ్డి గారిపల్లెలో నిర్మించిన సిమెంట్ రోడ్ల నిర్మాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులను నారాయణరెడ్డిగారిపల్లె గ్రామ ప్రజలు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగి, వెంకట్రామా రాజును పరామర్శించిన మానవత వ్యవస్థాపకులు యన్ రామచంద్ర రెడ్డి



**రాయచోటి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 27** రాయచోటి మున్సిపల్ పరిధిలోని కలెక్టరేట్ కార్యాలయం సమీపం రాజీవ్ స్వగృహాలో నివాసం ఉన్నటువంటి విశ్రాంతి ఉద్యోగి, మానవతా సభ్యులు వెంకటరామరాజు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు మానవతా ప్రధాన సభ్యులు నరసింహారెడ్డి వ్యవస్థాపకులు రామచంద్ర రెడ్డి గారికి తెలియజేయడం జరిగింది. తక్షణమే స్పందించిన ఆయన రాయచోటి మానవతా అధ్యక్షులు గాండ్లపెంట ఖాదర్బాషా, సెక్రెటరీ అంకం జయచంద్ర రెడ్డి, చైర్మన్ అరమాటి శివగంగి రెడ్డి, కన్వీనర్ వెంకటరామిరెడ్డి (బాబు ) నరసింహ రెడ్డి,సుదర్శన్ రెడ్డి, అస్రఫ్ అలీ ఇతరులతో కలిసి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్య బారిన పడిన వారిని భయపడాల్సిన అవసరం లేదని మానవతా కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండి కావలసిన సహాయ సహకారాలు అందజేస్తారని వారికి మనో ధైర్యాన్ని కల్పించారు. అనంతరం వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు.....

## వరంగల్ రజతోత్సవ సభకు బయలుదేరి వెళ్లిన బిబినగర్ బిఆర్ఎస్ శ్రేణులు



**యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.27)** జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలంలోని పలు గ్రామాల నాయకులు,కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తరలి వెళ్లారు.మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ జెండాలు ఆవిష్కరించి,బస్సులలో సభకు భారీ ఎత్తున బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్,మాజీ మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల అశోక్,వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మే 6న శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శ్రీ సీతా జయంతి

**జనసముద్రం న్యూస్ ,ఏప్రిల్ 27,** ఒంటిమిట్ట :ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో మే 6వ తేదీ శ్రీ సీతా జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, పరివార దేవతలకు తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం మూలవర్లకు వ్యాసాభిషేకం, ఆరాధన, అర్చన చేస్తారు.సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు ఆలయంలోని రంగ మండపంలో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులను వేంచేపు చేస్తారు. ప్రత్యేకంగా సీతమ్మవారికి "వాసంతిక పూజ" మల్లె పూలతో సహస్రనామ అర్చన నిర్వహిస్తారు.మే నెలలో విశేష పర్వదినాలు మే 6వ తేదీ శ్రీ సీతా జయంతిమే 12వ తేదీ పౌర్ణమి సందర్భంగా ఉదయం 9:30 నుండి 11:30 గంటల వరకు శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహిస్తారు. మే 22వ తేదీ ఉదయం 6 గంటలకు హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ సంజీవరాయ స్వామివారికి అభిషేకం అర్చన జరుగుతుంది.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మాక్ పాలీ సెట్ - 2025 నిర్వహణ



**రాయచోటి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 27** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం నాడు మాక్ పాలిసెట్-2025 ప్రవేశ పరీక్షను నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పి. శివ శంకర్ మరియు విశిష్ట అతిథిగా డాక్టర్ కె. తులసి కృష్ణ హాజరయ్యారు . ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ ,ఏకాగ్రత ,పట్టుదల కనపరిచి కోర్సు మొదటి సంవత్సరము నుండి ప్రణాళికను సిద్ధం చేసుకుని అకడమిక్ అంశాలతో పాటు శాస్త్ర, సాంకేతిక రంగంలో మారుతున్న మార్పులను గమనిస్తూ అన్ని అంశాల యందు మెలకువలను అభివృద్ధి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తులసి కృష్ణ మాట్లాడుతూ మాక్ ప్రవేశ పరీక్షల ద్వారా విద్యార్థులకు సమయ నిర్వహణ, ఆత్మవిశ్వాసం మరియు అప్పులు గుర్తించడానికి అభిప్రాయపడ్డారు. మాక్ పరీక్షలు విద్యార్థులకు అసలైన పరీక్ష వాతావరణాన్ని అనుభవించే అవకాశం కల్పిస్తాయని,ప్రశ్నల నమూనా, సమయం కేటాయింపు, మరియు తమ సన్నద్ధత స్థాయిని అంచనా వేయడంలో ఇవి ఎంతో ఉపయుక్తం అని వివరించారు. విద్యార్థి తన బలాలు, బలహీనతలు తెలుసుకోవడానికి మాక్ పరీక్షలు మంచి అవకాశాన్ని అందిస్తాయని దీనివల్ల ఎక్కడ తక్కువగా ప్రాక్టీస్ చేయాలో, ఏ అంశం పట్ల మరింత శ్రద్ధ చూపించాలో స్పష్టంగా తెలుసుకోగలుగుతామని వివరించారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి పరిసర ప్రాంతాలైన లక్కిరెడ్డిపల్లె, రామాపురం, సంబేపల్లి, చిన్నమండెం ,సుండుపల్లి ,మరియు గాలివీడు ప్రాంతాల నుండి ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, నిర్వహించిన మాక్ పాలీ సెట్ ప్రవేశ పరీక్షకు 384 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా మాక్ పాలీ సెట్ కు హాజరైన విద్యార్థిని విద్యార్థులకు పాలిటెక్నిక్ విద్యపై అవగాహన కల్పిస్తూ శాస్త్ర ,సాంకేతిక రంగం భవిష్యత్తును శాసిస్తుందని, పాలిటెక్నిక్ కోర్సు ఎంచుకున్న , విద్యార్థులకు అపార ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ నందు కంప్యూటర్ సైన్స్,ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ ,మెకానికల్ మరియు సివిల్ విభాగాల కోర్సులు అందుబాటులో ఉన్నాయని, పాలీసెట్ ప్రవేశ పరీక్ష యందు అర్హత పొందిన ప్రతి విద్యార్థికి కళాశాల ఫీజు ప్రభుత్వమే భరిస్తుందని, అకడమిక్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ యందు ప్రతిభ కనబరిచిన ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. ఈ కళాశాలలో డిజిటల్ లైబ్రరీ, అర్థమెటిక్ ,రీజనింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు ఈ సెట్ కు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలియజేశారు. మొబైల్ వినియోగం మరియు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ క్రమశిక్షణ, పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాలిటెక్నిక్ అడ్మిషన్ మరియు కోర్సు తదితర అంశాలపై వివిధ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. మాక్ పాలీసెట్ నందు ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఆకర్షణీయమైన బహుమతులు మరియు జ్ఞాపికలను బహుకరించారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి . బాలాజీ , వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవుని కి సేవ చేయడం మనసుకు తృప్తిని ఇస్తుంది

- మానవత కేంద్ర కమిటీ సభ్యుడు వై ప్రసాద్ యాదవ్



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 27** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నెల వారి సమావేశం ఈ రోజు ఉదయం 8.00 గంటలకు నలంద హైస్కూల్ నందు జరిగింది. ఈ కార్యక్రమం అధ్యక్షుడు షఫీ నాయక్ అధ్యక్షతన జరిగింది. పహాల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన వారి ఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాలు సభ్యులందరూ మౌనం పాటించారు కార్యక్రమంలో చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మంచి విలువలతో కూడిన సంస్థ, ఆ సంస్థ చేసే కార్యక్రమాలను వివరించారు. స్వచ్ఛందంగా సభ్యులు చేరి మానవతా సంస్థను ఎంతగానో ఆదరిస్తూ అభిమానిస్తూ అభివృద్ధి పరుస్తూ ఉన్న సభ్యులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలియజేశారు తర్వాత కేంద్ర కమిటీ సభ్యుడు వై ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ మానవులకు సేవ చేయడం మనసుకు తృప్తిని ఇస్తుందని తెలియజేశాడు అలాగే ప్రతి నెల ఒక పేద కుటుంబాన్ని గుర్తించి వారికి ఆర్థిక సాయం అందజేయాలని తెలియజేశాడు సన్మాన గ్రహీత అయినటువంటి కొండూరు వెంకటరామరాజు మాట్లాడుతూ రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నా సేవను గుర్తించి నాకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. మీ అందరి సూచనలు సలహాలతో ఆసుపత్రిని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలియజేశారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చేసే పనులు చాలా విలువతో కూడుకున్నవి అని కొనియాడారు. మానవతాకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేసారు. ముఖ్య అతిథి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కొండూరు వెంకటరామరాజు ని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరపున దుస్సాలువ, పూలదండ, మెమెంటోతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షఫీ నాయక్, కేంద్ర కమిటీ సభ్యులు - వై. ప్రసాద్ యాదవ్,చైర్మన్ బాల సుబ్రమణ్యం, కో చైర్మన్ శివ శంకర్ రెడ్డి, కన్వీనర్ అరె. శివయ్య, కోశాధికారి రవిశంకర్, రక్తదాత పకీరయ్య, డైరెక్టర్స్ రమణారావు, శ్రీరాములు రామాంజనేయులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కొండూరు వెంకటరామరాజు, సభ్యులు రవి శంకర్, చిన్న రమణ, సాయి చరణ్ యాదవ్, యనమల విశ్వనాథ్, గంటా వెంకటకృష్ణ యల్ ఐ సి. గంగయ్య, జయన్న, రెడ్డయ్య , వెంకీ ,వెంకట సుబ్బయ్య, శ్రీనివాసులు , కిరణ్, సునీల్

## పేదరిక నిర్మూలనకు అర్హులందరికీ సంక్షేమ పథకాలు



- రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**చిన్నమండెం, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 27:-** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకు విశేష కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చిన్నమండెం మండలం బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... గతంలో పేదలకు సంక్షేమ పథకాలు అందక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిజమైన పేదలను గుర్తించి వారందరికీ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. త్వరలో అర్హులకు నూతన పెన్షన్లు, ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను పేదలందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను మంత్రివర్యులు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించడం జరిగింది. దీంతో బాధితులు మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆదివారం అనంతపురం గంగమ్మ తల్లిని దర్శించుకున్న వేల మంది భక్తులు



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 27** లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామం లో వెలసిన శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి నీ ఆదివారం వేల మంది భక్తులు దర్శించుకున్నారు కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం గంగమ్మ తల్లి, పసుపు కుంకుమతో,నైవేద్యంతో చాలామంది భక్తులు ఉదయాన్నే వరపడి ముక్కులు తీర్చుకున్నారు దూర ప్రాంతాల నుంచి ఎంతోమంది భక్తులు ఉదయాన్నే ఐదు గంటల నుంచి సాయంత్రం 6 వరకు ఆమె దర్శనం కోసం ఎదురు చూస్తుంటారు దూర ప్రాంతాల నుంచి వచ్చేటటువంటి వాళ్ళు టాక్టర్లు పెద్ద ఆటోలలో వచ్చి అక్కడే భోజనాలు చేసుకుని విందు భోజనాలు ఆరగించుకుంటారు పూజారులు చెల్లు నాగేంద్ర వారి బంధువులు వచ్చిన భక్తాదులందరికీ సులువుగా దర్శనాలు చేయించి పంపిస్తున్నారు

## బిజెపి పార్టీకి రాజీనామా చేసిన బీజేవైఎం జిల్లా నాయకులు




**యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.27)** జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణానికి చెందిన బిజెవైఎం నాయకులు దేవరుప్పల పృధ్వీరాజ్ తో పాటు పెంచికల సత్యశివసాయి ప్రసాద్,గోరుకంటి శివ కుమార్ మరియు ఆకుల సాయి కుమార్ లు భారతీయ జనతా పార్టీకి మరియు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామ చేయడం జరిగింది.వారు మాట్లాడుతూ మేము గత 10-12 సం? రాలుగా బిజెపి పార్టీ సిద్ధాంతాలకు అణుగుణంగా బిజెపి పార్టీ మరియు బీజేవైఎం ఎదుగుదల కోసం అహర్నిశలు శ్రమించాము.మారిన పరిస్థితుల వల్ల మేము నేటి నుంచి బిజెపి పార్టీ కోసం పని చేయడం మాని,పార్టీలో ఉండటం ఇష్టం లేక పార్టీ పదవులకు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాము.బీజేపీ స్థానికంగా ప్రతి పక్ష పాత్ర పోషించడంలో విఫలం అయ్యింది,అధికార పార్టీ ప్రకటించిన పథకాల అమలులో సంక్షేమ పథకాల నిర్వహణలో పూర్తిగా విఫలమైనా,స్థానిక బిజెపి నాయకత్వం అధికార పార్టీనీ ప్రశ్నించడంలో ఫెయిల్ అయ్యింది.పార్టీ అదికార కార్యక్రమాల్లో అట్టడుగు స్థాయి కార్యకర్తలకు సమాచారం అందించిన ఊసే లేదు.ఇలాంటి చర్యలతో పార్టీకి క్యాడర్ కు మధ్య దూరాన్ని పెంచడం జరిగింది.పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజు జెండా ఆవిష్కరణ విషయాన్ని సైతం తెలియజేయకపోవడం చాలా బాధాకర విషయం.సిద్ధాంతాలను గాలికి వదిలేసి,వ్యక్తిగత భజన,వ్యక్తిగత స్వార్థంతో పార్టీని కొంత మంది వ్యక్తులకు తొత్తుగా మార్చడం నచ్చకనే మా ఈ నిర్ణ యం.ఐదు సంవత్సరాలు కార్యకర్త ప్రజల కోసం అధికార పార్టీపై కొట్లాడితే జనాల్లో మంచి అభిప్రాయం వచ్చినపుడు పార్టీ టికెట్ మాకంటే మాకని కొట్లాడి పార్టీ టికెట్ తెచ్చుకొని చివరికి పక్క పార్టీలకు లోలోపల మద్దతును ఇచ్చేటటువంటి వ్యవహారం నచ్చట్లేదు.గ్రామీణ స్థాయిలో కష్టపడి పార్టీని నిలబెట్టిన కార్యకర్త వార్డ్ మెంబర్,ఎంపీటీసీ,సర్పంచ్ పదవులకు పోటి చేద్దాం అంటే వెన్ను తట్టి నిలిచే నాయకుడే లేరు.కార్యకర్త కార్యకర్త గానే ఉంటూ జెండాలు మోస్తూనే మిగలాలా,పెద్ద నాయకులకు ఊడిగం ఉండాలా,కార్యకర్త ప్రజా ప్రతినిది కావొద్దా అని సూటిగా స్థానిక నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నాం.కార్యకర్తకు మంచి అయినా చెడు అయినా నిలబడి ధైర్యం చెప్పే నాయకుడు లేడు,కార్యకర్తలకు ఏదైనా సమస్య ఎదురైతే,ఎవరి పైన ఐతే కొట్లాడుతామో తిరిగి వారి దగ్గరికే వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.ఇంత కాలం మాకు ఎల్లవేళలా సహయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తు మీ సహయ సహకారాలు ఎల్లప్పుడు

# బ్యాడ్మింటన్ ఓపెన్ టోర్నమెంట్ ప్రారంభం

● విజేతలకు బహుమతులు అందజేత

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.27)**
జనసముద్రం పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ ఫ్యాట్ బాయ్ బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించిన బ్యాడ్మింటన్ ఓపెన్ టోర్నమెంట్ ని ప్రారంభించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,పోచారం మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,సీఐ రాజు.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ టెన్నిస్,బ్యాడ్మింటన్ ఈ ఆటల్లో దాదాపు కొంత వరకు పోలికలుంటాయి.అదే విధంగా తేడాలు చాలానే ఉంటాయి.అయితే దేని ప్రత్యేకత దానిదే.దేనికి ఏదీ తీసిపోదు.టెన్నిస్‌కు కండబలంతో పాటు,బుద్ధి బలమూ కావాలి. కానీ బ్యాడ్మింటన్‌కు బుద్ధబలమే ప్రధానం.అదే బ్యాడ్మింటన్‌లో ప్రత్యేకం.చేతి



మణికట్టుతో ఇంద్రజాలం చేస్తే,ప్రత్యర్థి ఎవరైనా సరే మట్టికరవాల్సిందే.టోర్నీ ఏదైనా సరే టైటిల్ వశం అవ్వాల్సిందే.దీన్ని బట్టి బ్యాడ్మింటన్ ఎంత ఆసక్తిగా ఉంటుందో వేరే చెప్పాల్సిన పనిలేదు.నిజానికి బ్యాడ్మింటన్ అంటే ఇంతకుముందు భారత్‌లో పెద్దగా ప్రాధాన్యముండేది కాదు.అది అందరికీ తెలిసిన విషయమే.అలాంటి పరిస్థితులల్లో ప్రత్యేకించి దేశంలో క్రికెట్ రాజ్యమేలుతున్న తరుణంలో ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ టోర్నీ ప్రస్తుతం అందరి అభిమానాన్ని చూరగొనే స్థాయికి చేరుకుందంటే,దాని వెనక భారత షట్లర్ల కొన్నేళ్ల శ్రమ,పట్టుదల,దీక్ష దాగి ఉన్నాయని తెలుపుతూ ప్రథమ బహుమతిగా 3000/- రూపాయలు,రెండవ బహుమతిగా 2000/- రూపాయలు అంధుచమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్,వెంకటరమణ,ఉపాధ్యక్షుడు కోరుబోతు నాగరాజు ముదిరాజ్,ఎస్సై బాల్ రెడ్డి,జగన్ రెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు,డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు,ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్,కోచ్ అజయ్,భాస్కర్,నాయకులు కదుపొల్ల రాజు,పిట్ల విజయ్,వివిధ హోదాలో ఉన్న పోలీస్ అధికారులు,హైద్రాబాద్,రంగారెడ్డి,మేడ్చల్ జిల్లాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## 29 న ఊటుకూరు లో ఉధ్యాన సమ్మేళనం :

**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 27**
ఒంటిమిట్టఉద్యాన పంటల పై రైతుల్లో అవగాహన కల్పించేందుకు ఉద్యాన శాఖ వైయస్సార్ కడప జిల్లా వారి ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీన మంగళవారం నాడు కడప టౌన్ రాయచోటి రోడ్డు పరిధిలో మాధవి కన్వెన్షన్ సెంటర్ హాల్లో ఉద్యాన సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు కడప ఉద్యాన శాఖ అధికారి సింధూరి తెలిపారు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5.30 నిమిషాల వరకు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఉద్యాన శాస్త్రవేత్తలతో పంట సాగుపై ప్రసంగాలు, ఉద్యాన రంగంలో ఉన్న వివిధ నిష్ణాతులచే ప్రసంగాలు, ఆధునిక సాంకేతికతపై ప్రసంగాలు రైతులు, వ్యాపారస్తులు, ఎగుమతి ధార్లచే మార్కెటింగ్ అనుస%శీ%దానం వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఉద్యాన రంగంలో నూతన సాంకేతిక, రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లు వాతావరణ మార్పులు, మార్కెటింగ్ అంశాలపై ప్రధానంగా చర్చిస్తారని తెలిపారు. రైతులను శక్తిమంతులు చేయడం సుశ%శీ%పన్నులు చేయడం అనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన ఈ సదస్సుకి రైతులు హాజరై సాధవకాశన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాము.

## శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో కుంకుమ అర్చన,అన్న ప్రసాద వితరణ.



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జన సముద్రం దినపత్రిక, ఏప్రిల్ 27 ఉప్పల్ ఇంచార్జ్:-**
ఉప్పల్ శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో చైత్ర మాస అమావాస్య సందర్భంగా శ్రీ మహామ్మాయి దేవి ప్రత్యేక అలంకరణ మరియు అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి,ఉప్పోజి బిక్ష పతి,రాజు గోపాల చారి,శ్రీను,విజయ్,పల్లెర్ల గోపి, చోల్లెటి బ్రహ్మ చారి,పురుషోత్తం, శ్రీనివాస్,శ్రీధర్,శ్రీనివాస్ గౌడ్,మందుముల అంజిరెడ్డి, గుజ్జుల నరసింహ రెడ్డి, శ్రీనివాస్, మల్లేశ్, మహేష్, సంతొష్, సాయి, శివ, ఉపేందర్, గౌడ్, శ్రీకాంత్ చారి ,పాపయ్య గౌడ్, మల్లేశ్, రవి ,జంగయ్య, తురాయి దాస్,మహేందర్, పుడురి క్రిష్టా రెడ్డి ,కృష్ణ, నరసింహ చారి,తీగ విఠల్ రావు,నర్సింగ్ రావు, జగన్, సదానంద్ గౌడ్, రాజు, కృష్ణ,మొహన్ రెడ్డి, పసుపు నెటి రమేష్, ప్రశాంత్ కుమార్, పవన్ కుమార్, వెంకటేశ్, భవాని శంకర్, సాయిరాం, గౌతమ్ చారి, సంతోష్ కుమార్,అశోక్ గౌడ్,తదితర భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు బయలుదేరిన డిండి గులాబి దళం



**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 27: డిండి :-**
వరంగల్లోని ఎల్కతుర్తి గ్రామంలో ఆదివారం నిర్వహించబడిన బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండలకేంద్రం నుండి ఆదివారం ఉదయం పట్టణ పార్టీ శ్రేణులు బయలుదేరారు. జాతీయ రహదారిలోని చౌరస్తాలో పార్టీ పతాకాన్ని పట్టణ పార్టీ అధ్యక్షులు గిరమోని శ్రీనివాసులు ఎగురవేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు వడిత్య రమేష్ నాయక్ జండా ఊపి యాత్రను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాఘవాచారి, పున్న లింగమయ్య, పీర్ మహమ్మద్, బల్మూల తిరుపతయ్య, జైపాల్ నాయక్, మహేశ్వరం గోపాల్, బల్మూరు లక్ష్మయ్య, రామచంద్రం, బుషిపాక రామస్వామి, డిండి పట్టణ యూత్ అధ్యక్షులు ఎండి రషీద్, బాసిత్, బిఆర్ఎస్వి మండలాధ్యక్షుడు గుర్రం సురేష్, గొడుగు శ్రీశైలం, కాసుల ఐలేష్ చారి, గొడుగు రాజు, బిక్కుమాండ్ల వినోద్, జూలూరు వెంకటేష్, జయవర్ధన్, తుమ్మల మాధవరెడ్డి, కటికర్ల కర్ణాకర్, జంతుక రేనయ్య, ఎస్కె అన్వర్, నూకం లాలు మల్లప్ప, కూతటి నరేష్,పోలం శేఖర్, ఒగ్గు హరీష్,పొలం ఆంజనేయులు, వావిల్ల బాలరాజ్, నోముల శ్రీను, బుష్పాక సాయి, నగేష్ తదితర బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోదావరిఖని 5ఇంక్లైన్ అంబేద్కర్ పార్కో కనీస సౌకర్యాలు కల్పించాలి

● పార్క్ లో వాకింగ్ ట్రాక్ నిర్మిచాలి మరియు ఓపెన్ జిమ్ సౌకర్యం కల్పించి, భద్రత ఏర్పాటు చేయాలి

● సింగరేణి యాజన్యాన్ని కోరిన పార్క్ వాకింగ్ అసోసియేషన్ నిర్వహకులు రేణికుంట్ల నరేంద్ర

**జనసముద్రం న్యూస్ : ఏప్రిల్ 27 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**
గోదావరిఖనిలోని 5ఇంక్లైన్ లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పార్క్ లో కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదివారం రోజున ఉదయం వాకింగ్ అసోసియేషన్ టీం సింగరేణి యాజమాన్యాన్ని కోరడం జరిగిందన్నారు. అనంతరం ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఉపాధ్యక్షులు రేణికుంట్ల నరేంద్ర మాట్లాడుతూ గతంలో ఈ పార్క్ పూర్తిగా అసంఘిక కర్యాకాలపాలకు అడ్డాగా ఉండేదాని పూర్తిగా శిధిలావస్థకు చేరుకొని ఉంటే నాడు మా వంతుగా యువజన సంఘంగా పెద్ద ఎత్తున పోరాడి అప్పటి సింగరేణి జిఎంల దృష్టికి మరియు సింగరేణి సి అండ్ ఎండి దృష్టికి తీసుకెళ్లి సుమారు 70 లక్షలకు పైగా నిధులు కేటాయించడం జరిగిందని, దానిలో భాగంగా



నేడు ప్రజలకు అందుబాటులోకి రావడం జరిగుందన్నారు. అయితే రోజు ఉదయం సాయింకాలం ఈ పార్క్ వృద్దులు, మహిళలు, యువకులు, పెద్దమనుషులు పెద్ద సంఖ్యలో వాకింగ్ కొరకు వ్యాయామం కొరకు పార్క్ వస్తుంటారు కావున మేము సింగరేణి యాజమాన్యాన్ని ఈ పార్క్ లో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని, అలాగే ఓపెన్ జిమ్ సౌకర్యం కల్పించాలని, మరియు పార్క్ భద్రత ఏర్పాటు చేయాలని అదే విధంగా పోలీస్ పెట్రోలింగ్ కుడా చేయాలని వారు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో వాకింగ్ అసోసియేషన్ నిర్వాహకులు రేణికుంట్ల నరంద్ర, దాసరి రాజు, పనుగంటి రవి, మహేష్, శ్రీనివాస్, మల్లేష్, సుధాకర్, కొమరయ్య, తో పాటు మహిళలు, వృద్దులు మరియు రిటైర్డ్ కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ మంగళ్ళ మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ వాకిటి సంజీవరెడ్డి

● వాకిటి చంద్రశేఖర్ రెడ్డి,వాకిటి ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.27)**
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు మెట్టు వద్దగల శ్రీ మంగళ్ళ మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీబీనగర్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి,వారి కుమారులు వాకిటి చంద్రశేఖర్ రెడ్డి,వాకిటి ఇంద్రసేనారెడ్డి.అనంతరం వాకిటి చంద్రశేఖర్ రెడ్డి,వాకిటి ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పిఎసిఎస్ మాజీ చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అమావాస్య,పౌర్ణమి రోజున తమ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరుగుతుందని,అదేవిధంగా ఈ ఆదివారం రోజున అమావాస్య కావడంతో అన్న ప్రసాద వితరణ



నిర్వహించడం జరిగిందన్నారు.రైతులు అకాల వర్షాలు వచ్చే సూచనలు ఉన్నాయి కావున,తమ వరి కోతలను తొందరగా ముగించుకుని,కల్లాలలో ధాన్యాన్ని ఆరబోసుకొని,వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలన్నారు.అదేవిధంగా అధికారులు గన్ని బ్యాగులను,లారీలను సకాలంలో కొనుగోలు కేంద్రాలకు పంపించి,వరి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని సంజీవరెడ్డి అధికారులను ఒక ప్రకటనలో కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పహల్గామ్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన

● ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాచర్ల నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు

● చనిపోయిన మృతులకు ఘన నివాళులర్పించిన జనసైనికులు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 27**
పహల్గామ్ లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా పరిగణించాలని, ఉగ్రవాదాన్ని తుదముట్టించడంపై ప్రపంచమంతా ఏకతాటిపైకి వచ్చే సమయం ఆసన్నమైనదని మాచర్ల నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు పేర్కొన్నారు. కాశ్మీర్లో ఉగ్రవాదులు పర్యాటకులపై జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజు కొవ్వొత్తులు వెలిగించి నిరసన వ్యక్తం చేసి, చనిపోయిన మృతులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నక్షత్రపు ప్రసాదరావు మాట్లాడుతూ ప్రపంచం గర్వించేలా ఐక్యమత్యంతో జీవిస్తున్న దేశా ఔనత్యాన్ని విచ్ఛిన్నం చేయాలన్న కుట్రలో భాగంగానే ప్రేరేపిత ఉగ్రవాదులు పర్యాటకుల్ని పొట్టన పెట్టుకున్నారన్నారు. ప్రధాని మోదీ నాయకత్వానికి ప్రపంచం మొత్తం వెన్నుదన్నుగా నిలవాలని, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లాంటి మహానాయకుడు తన దేశ రక్షణకోసం నడుం బిగించడాన్ని ప్రజలందరూ స్వాగతించాలన్నారు. అఖండ భారతావనిపై జరిగిన దాడికి నిరసనగా ప్రజలందరూ పాలకులకు సంఘీభావం తెలపాలని, ఉగ్రదాడిలో మరణించిన వారి కుటుంబాలకు అందరూ అండగా నిలవాలని సూచించారు. రేపటి తరమైన యువత కుల, మతాలకు అతీతంగా భారత ప్రభుత్వానికి మద్ధతుగా నిలవాలన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ షరీఫ్, బార్లపూడి మల్లిఖార్జునరావు, లింగారెడ్డి, పటాన్ జాన్ సాహెబ్, మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు బయలుదేరిన ఘట్కేసర్ బిఆర్ఎస్ నాయకులు






**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.27)**
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ 25వ సంవత్సరం వార్షికోత్సవంను పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరించిన యువ నాయకులు డాక్టర్ చామకూర భద్రారెడ్డి.అనంతరం వరంగల్ రజతోత్సవ సభకు బయలుదేరి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగులపల్లి రమేష్,ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి,ఘట్కేసర్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్,ఘట్కేసర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి,నాయకులు చందుపట్ల వెంకటరెడ్డి,మేకల నర్సింగ్ రావు,సారా శ్రీనివాస్ గౌడ్,బొక్క విష్ణువర్ధన్ రెడ్డి,కొమ్మగోని రమాదేవి,రేసు లక్ష్మారెడ్డి,చందుపట్ల ధర్మారెడ్డి,బండారి ఆంజనేయులు గౌడ్,ఖలీల్ ఏ రాజు,పగిడం వెంకటేశ్వరరావు,జనగామ యాదగిరి రావు,రొడ్డ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు బృందం మరియు చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ అధికారులు చింతలపూడి మండలంలో దాడులు



**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 27**
చింతలపూడి మండలం కంచనగూడెం గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై దాడులు నిర్వహించగా శాకా చిన పుల్లారావు కు సంబంధించిన (200) లీటర్ల పులిసిన బెల్లపు ఊట ధ్వంసం చేసి , అతని వద్ద నుండి (10) లీటర్ల నాటు సారాయి, (500) గ్రాములు ఈస్ట్ , (1) కేజీ ఆలం స్వాధీన పరచుకొని , అతనికి బెల్లం సరఫరా చేయువారు గురించి విచారించగా , చింతలపూడి నగర పంచాయతీ లో కుమార్ ట్రేడర్స్ అను కిరాణా దుకాణము యజమాని అయిన జల్దు పార్థ శేషగిరి రావు అని నిర్ధారించుకొని వెంటనే అచట నుండి బయలు దేరి కిరాణా దుకాణము/గోడౌన్ నకు రాగా మధ్యవర్తుల సమక్షము లో సోదాలు చేయగ (3240) కేజీల బెల్లము , (8) కేజీ ల ఈస్ట్, (5) కేజి ల ఆలం ను స్వాధీన పరచుకొని వారిరువురి పై కేసు నమోదు చేయడమైనది!పట్టుబడిన బెల్లం యొక్క విలువ సుమారు రూ:1,50,000/- ఉంటుందని అంచనా వేయడమైనది! ఈ కేసు లోని నిందితులను ఈ రోజు 27- 04- 2025 మేజిస్ట్రేట్ వారు ఎదుట హాజరు పరచగా , వారి ఇద్దరిని రిమాండ్ విధించారు! ఈ దాడులలో ఇస్తఫ్ ఏలూరు, ఎస్.ఐ.ఎండ్.ఆరిఫ్ , స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్ ,మరియు సిబ్బంది పాల్గొన్నారు అని చింతలపూడి సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!

## వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభకు బయలుదేరిన నెమరగోముల బిఆర్ఎస్ నాయకులు



**యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.27)**
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ వరంగల్ ఎల్కతుర్తి లో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ బహిరంగ సభకు నెమరగోముల గ్రామ శాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి,సభకు పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రస్తుత పిఎసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు,నాయకులు ఎండి సాదత్ ఖాన్,ఆముదాల శ్రీధర్ గౌడ్,గొట్టిముక్కల నరేందర్ రెడ్డి,నామాల కృష్ణ,కొలిచెలిమె ఐలయ్య,సంకూరి మహేందర్,పొగాకు శ్రీరాములు,ఆముదాల మల్లేష్ గౌడ్,తంతరపల్లి భాస్కర్ గౌడ్,నామాల బాలరాజు గౌడ్,కడారి వెంకటేష్,ఆముదాల సౌశీల్ గౌడ్,కొరిమిళ్ళ గణేష్ రెడ్డి,సంతోష్ గౌడ్,పొగాకు సత్తయ్య,మునిగల్ల గంగయ్య,కొలిచెలిమె వెంకటేష్,గడ్డం నర్సింగ్ రావు,ఆముదాల గణేష్,దేగల బాబు,ఆముదాల శివకుమార్,బాలకృష్ణ,పంపరి మధు తదితరులు పాల్గొన్నారు

# యాగంటి మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన శ్యామరాజుపురం సర్పంచ్ తాటి రామారావు

● **మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తోనే సాధ్యం.**

**జనసముద్రంన్యూస్, దుర్గి, ఏప్రిల్ 27**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని శ్యామరాజుపురం గ్రామ సర్పంచ్ గా తాటి రామారావు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో శనివారం వైసీపీ నుండి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా తాటి రామారావు ను టిడిపి కండువాతో సాదరంగా పార్టీలోకి యాగంటి మల్లికార్జునరావు ఆహ్వానించారు. అనంతరం యాగంటి మాట్లాడుతూ నాటి జగన్ ఐదేళ్ల పాలనలో అరాచకం రాజ్యమేలిందన్నారు. సంక్షేమ పథకాలను ఎరవేసి లక్షల కోట్లను దోచుకున్నారన్నారు. జగన్ హయాంలో ఏ ఒక్క పరిశ్రమ రాష్ట్రానికి రాలేదని, దీంతో లక్షలాది మంది యువత నిరుద్యోగులుగా



మిగిలారన్నారు. మూడు రాజధానుల పేరుతో ప్రజలను మోసం చేసి రాష్ట్ర రాజధాని అమరావతిని నిర్వీర్యం చేశాడన్నారు. జగన్ మోసపూరిత ప్రకటనలను ప్రజలు నమ్మడం లేదన్నారు. 11 సీట్లతో కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా రాష్ట్ర ప్రజలు జగన్ కు బుద్ధి చెప్పినా అతని ప్రవర్తనలో ఇంకా మార్పు రాలేదన్నారు. జగన్ శవ రాజకీయాలు చేయడం అలవాటుగా మార్చుకున్నాడన్నారు. అవినీతికి పాల్పడి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దోచుకొని జైళ్ళపాలైన వైసిపి నాయకులను పరామర్శించడం సిగ్గుచేటున్నారు. మద్యం కుంభకోణంలో జగన్ కు జైలు జీవితం తప్పదన్నారు. అనంతరం తాటి రామారావు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజలంతా విశ్వాసంతో ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితుడినై టిడిపిలో చేరినట్టు ఆయన పేర్కొన్నారు. వైసిపి పాలనలో శ్యామరాజు పురంలో ఏ ఒక్క అభివృద్ధి పని జరగలేదన్నారు. 2019 తర్వాత శ్యామరాజపురంలో అభివృద్ధి శూన్యమని, అభివృద్ధి కోసమే తాను తిరిగి టిడిపిలో చేరానన్నారు. శ్యామరాజుపురంను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో దుర్భాకుల ప్రసాద్, వీరు, మాగులూరినారయ్య, మేకల దాసు, జానకిరామయ్య, సింగు నాగేశ్వరావు, టీడీపీ చావా రామారావు, బట్టు శ్రీను, బుజ్జి, నాగేశ్వరావు, హనుమంత్, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్?లోనే అతి ఎత్తైన భవనం ఎక్కడుందో తెలుసా..? ఎన్ని అంతస్థులు అంటే..?



57 అంతస్థుల్లో హైదరాబాద్?లో భవనం తెలంగాణలోనే అతి ఎత్తైన బిల్డింగ్?గా గుర్తింపు పొందింది. ఈ పెద్ద భవనం ఆ ప్రాంతానికే కాదు, నగరానికే ల్యాండ్ మార్క్?గా మారనుంది. ప్రస్తుతానికి భవన నిర్మాణం పూర్తి అయి, తుది మెరుగులు దిద్దుతున్నారు. పూర్తి డీటేల్స్ తెలుసుకుందాం పదండి....ఈ ప్రపంచంలో ఎత్తైన బిల్డింగ్.. దుబాయ్‌లోని బుర్జ్ ఖలీఫా అని చాలామందికి తెలుసు. మరి భారత్‌లో ఎత్తైన బిల్డింగ్ ఏది అంటే.. చాలామందికి తెలియకపోవచ్చు. ముంబైలోని ఇంపీరియల్ టవర్-1, టవర్-2 దేశంలో ఎత్తైన బిల్డింగ్స్‌గా ఖ్యాతి గడించాయి. మరి మన తెలంగాణ కేపిటల్ హైదరాబాద్‌లో ఎత్తైన బల్డింగ్ ఏదో తెలుసా..?. ఈ ప్రశ్నకు నూటికి 99 మందికి సమాధానం తెలియదు. ఆ ఆన్సర్ మేం పట్టుకొచ్చేశాం. హైదరాబాద్ సిటీలో అత్యంత ఎత్తైన బిల్డింగ్ కోకాపేట్?లో సాస్?క్రాన్ పేరుతో తుది మెరుగులు దిద్దుకుంటుంది. ఇదే నగరంలోనే ఇప్పటి వరకు నిర్మించిన అత్యంత ఎత్తైన బిల్డింగ్. ఇంకా చెప్పాలంటే.. తెలంగాణలోనే అతి ఎత్తైన బిల్డింగ్?గా గుర్తింపు పొందింది. ఏకంగా 57 అంతస్థుల్లో 4.5 ఎకరాల విస్తీర్ణంలో నివాస భవనంగా దీని నిర్మాణం జరిగింది. పైన ఫ్లోర్ నుంచి చూస్తే.. సగం హైదరాబాద్ కనిపిస్తుంది. కింద నిలబడి చూస్తే ఆఖరి ఫ్లోర్ ఎక్కడుందో జాడ కూడా దొరకదు. ఈ పెద్ద భవనం హైదరాబాద్ నగరానికి ఒక ఐకానిక్ ల్యాండ్ మార్క్?గా నిలవనుంది. అయితే ఈ భారీ బిల్డింగ్‌లో ఒక అంతస్తుకు ఒక ఫ్లాట్ మాత్రమే ఉండటం మరో విశేషం. అయితే నగరవ్యాప్తంగా ఇంకా ఇలాంటి భారీ బిల్డింగ్‌లు ఇంకొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. 62 అంతస్థులు మరో భవనం అనుమతులు పొందే దశంలో ఉంది. దాని నిర్మాణం పూర్తయితే.. 57 అంతస్థుల భవనం రికార్డు బ్రేక్ అవుతుంది.

### యూపీఎస్సీ, గ్రూప్ 1లో ఎస్సీ స్టడీసర్కిల్ అభ్యర్థుల సత్తా.. మొత్తం ఎంత మంది సెలక్టయ్యారో తెలుసా?

తాజాగా విడుదలైన సివిల్ సర్వీసెస్ తుది ఫలితాల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందిన ఇద్దరు అభ్యర్థులు ప్రతిభ చాటారు. ఈ మేరకు ఎస్సీ సంక్షేమ శాఖ కమిషనర్ క్షితిజ ఓ ప్రకటనలో తెలిపారు. మరోవైపు గ్రూప్ 1 ఫలితాల్లోనూ వందలోపు ర్యాంకులు దాదాపు 35 నుంచి 40 మంది సాధించారు.. రాష్ట్రంలోని పలు చోట్ల ఏర్పాటు చేసిన ఎస్సీ, బీసీ స్టడీ సర్కిల్‌లలో యేటా పోటీ పరీక్షలకు ఉచితంగా నిరుద్యోగ యువతకు శిక్షణ ఇస్తుంటారన్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా విడుదలైన సివిల్ సర్వీసెస్ తుది ఫలితాల్లో ఫలితాల్లో ఎస్సీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందిన ఇద్దరు అభ్యర్థులు ప్రతిభ చాటారు. ఈ మేరకు ఎస్సీ సంక్షేమ శాఖ కమిషనర్ క్షితిజ ఓ ప్రకటనలో తెలిపారు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్‌లో గోకమల్ల ఆంజనేయులుకు 934 ర్యాంకు, రాంటెంకి సుధాకర్ 949వ ర్యాంకులు పొందారు. వీరు ఐఆర్ఎస్ పొందే అవకాశాలు ఉన్నాయని ఆమె తెలిపారు. ఎస్సీ స్టడీ సెంటర్‌లో శిక్షణ పొందిన అభ్యర్థుల్లో 27 మంది సివిల్స్ ప్రిలిమినరీలో అర్హత సాధించి ప్రధాన పరీక్షలు రాయగా, వారిలో ముగ్గురు ఇంటర్వ్యూకి ఎంపికయ్యారు. వీరిలో ఇద్దరు పోస్టులు సాధించారు. ఇక ఇటీవల టీజీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్ 1 ఫలితాల్లో శిక్షణ పొందిన వారిలో 35 నుంచి 40 మంది పోస్టులకు ఎంపికయ్యే అవకాశాలున్నాయి. వారిలో బి వనజ 38వ ర్యాంకు, మేరీగోల్డ్ 56వ ర్యాంకు, ఎం.రవితేజ 66వ ర్యాంకు, కిషన్‌పటేల్ 72వ ర్యాంకు, ఇ.రాకేష్ 78వ ర్యాంకు, బి.శ్రావణ్ 84వ ర్యాంకుల్లో మెరిశారని కమిషనర్ క్షితిజ తెలిపారు. ఎన్‌సీఈటీ-2025 అడ్మిట్ కార్డ్స్ విడుదల.. ఏప్రిల్ 29న ప్రవేశ పరీక్షదఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ (ఐటీఈపీ-2025) ప్రవేశాలకు సంబంధించి 2025-26 విద్యా సంత్సరానికి నేషనల్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్-2025 ఏప్రిల్ 29వ తేదీన నిర్వహించనున్నారు. తాజాగా ఈ పరీక్ష హాల్‌టికెట్స్‌ను ఎన్‌టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) విడుదల చేసింది. ఈ మేరకు అడ్మిట్ కార్డ్స్‌ను వెబ్‌సైట్‌లో పొందుపరిచింది.

# లంబాడ జేఏసీ నాయకులు జాదవ్ సాయి చైతన్యకు శాలువాతో సన్మానం

**ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 27**

ఆదర్శంగా తీసుకొని, వారి అనుభవాలను గుణపాఠంగా తీసుకొని,నేటి యువతరం ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రతికూల పరిస్థితులను అధిగమించి, ఆదర్శవంతంగా ముందుకు సాగి, జాతి, దేశ ప్రగతి కోసం పాటుపడాలని లంబాడి జేఏసీ అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ జగన్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు నేతావత్ రాందాస్ నాయక్ ప్రజా సంఘాల జేఏసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బానోత్ రామారావు అభిప్రాయపడ్డారు. ఆదివారం ఉట్నూరు మండల కేంద్రంలో ఐఏఎస్ లో 68వ ర్యాంకు సాధించిన జాదవ్ సాయి చైతన్య కు శాలువాతో ఘనంగా సన్మానించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మారుమూల గిరిజన ప్రాంతంలోని మధ్య తరగతి కుటుంబంలోనీ జాదవ్ గోవింద్ రావు హెడ్ కానిస్టేబుల్ తల్లి కవితబాయి ఉపాధ్యాయురాలు కుమారుడైనజాదవ్ సాయి చైతన్య 68వ ర్యాంకు రావడం చాలా గొప్ప విషయమని, ఎంతో శ్రమించి, ప్రోత్సహించిన తల్లిదండ్రులు కూడా ఆదర్శవంతులని, వీరి అనుభవాలను నేటితరం యువకులు గుణపాఠంగా



తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన కోరారు. ఏది ఏమైనా అదిలాబాద్ జిల్లాలో సాయి చైతన్య జాదవ్ కు ఐఏఎస్ లో 68 వ ర్యాంకు రావడం గర్వించదగ్గ విషయమని ఆయన కొనియాడారు. అనంతరం జాదవ్ సాయి చైతన్య కు మరియు వారి తల్లిదండ్రులైన కవిత గోవింద్ రావుకు శాలువాతో సన్మానించి, తీపి మిఠాయి తినిపించారు. వారి వెంట బిజెపి పార్టీ నాయకులు గూగ్లవత్ శ్రీరామ్,నాయక్ రాథోడ్ శేష రావ మాజీ సర్పంచ్ జాదవ్ జమునబాయి, పవర్ గంగారాం నాయక్,లంబాడి జేఏసీ కోశాధికారి జాదవ్ రాజేష్, పవర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ సతీమణి ప్రసవం.. పండంటి మగబిడ్డ జననం..!

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో జిల్లా కలెక్టర్ కోయ హర్ష సతీమణి విజయ డెలివరీ అయ్యారు. ఈ సందర్భంగా శస్త్ర చికిత్స చేసిన వైద్యులు కాన్పు చేశారు ఈ కాన్పులో రెండవ కొడుకుకు విజయ జన్మనిచ్చింది. కాగా తల్లి కొడుక సురక్షితంగా ఉన్నారని స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ అరుణ పేర్కొన్నారు. కలెక్టర్ సతీమణి సాఫ్ట్ వేర్ అయినప్పటికీ మొదటి నుంచి గోదావరిఖని ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం వస్తున్నట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ దయాల్ సింగ్, గైనకాలజిస్ట్ డాక్టర్ అరుణ చెప్పారు. మెడికల్ కాలేజ్ తోపాటు ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఆస్పత్రి సూపరింటెండెంట్ దయాల్ సింగ్ పేర్కొన్నారు. ఇదే క్రమంలో కలెక్టర్ సతీమణి చికిత్స నిమిత్తం ఆస్పత్రి ఇక్కడికే వస్తున్నట్లు వివరించారు. అన్ని విభాగాల వైద్యులు, శస్త్రచికిత్సకు అవసరమైన అధునాతన పరికరాలు, మందులు అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. ఎవరికి



ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రి సేవలందిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రతి ఒక్కరు ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఏకంగా జిల్లా కలెక్టర్ సతీమణి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందడం పట్ల అందరికి ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకున్నట్లు వైద్యులు చెబుతున్నారు. అధికారులు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటే.. అందరికి మరింత నమ్మకం కలుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

### నిరుద్యోగ యువతకు భలే ఛాన్స్.. SRTRI ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ.. దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (DDUGKY) పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఆధారిత సాంకేతిక శిక్షణా కోర్సులను ఉచితంగా అందించేందుకు ఆసక్తి గల గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకుల నుంచి.. తెలంగాణ ప్రభుత్వ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ.. దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (DDUGKY) పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఆధారిత సాంకేతిక శిక్షణా కోర్సులను ఉచితంగా అందించేందుకు ఆసక్తి గల గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు మే 5, 2025వ తేదీ నుంచి ప్రవేశాలు కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా అకౌంట్స్ అసిస్టెంట్(ట్యాలీ), కంప్యూటర్ హార్డ్‌వేర్ అసిస్టెంట్, ఆటో మొబైల్ 2 వీలర్ సర్వీసింగ్ వంటి కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇస్తారు. ఈ కోర్సులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ (బీకామ్), ఇంటర్మీడియట్, పదో తరగతిలో తప్పనిసరిగా ఉత్తీర్ణులై ఉండాలి. అలాగే



గ్రామీణ ప్రాంత అభ్యర్థులై ఉండాలి. చదువు మధ్యలో ఉన్నవారు, డ్రాప్ అవుట్స్ అర్హులు కారు. అభ్యర్థుల వయోపరిమితి తప్పనిసరిగా 18 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి. కోర్సు వ్యవధి మొత్తం మూడున్నర నెలల వరకు ఉంటుంది. ఆసక్తి కలిగిన వారు ఆఫ్‌లైన్ ద్వారా ఈ కింది అడ్రస్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రవేశాల సమయంలో అర్హత గల ఒరిజినల్ సర్టిఫికేట్స్, జిరాక్స్ సెట్, పాస్‌పోర్ట్ ఫోటో, ఆధార్ కార్డు, రేషన్ కార్డు సమర్పించవల్సి ఉంటుంది. ఈ చిరునామాకు చేరుకోవడానికి బస్సు, రైలు రవాణా సౌకర్యం కలదు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలకు 9133908000, 9133908111, 9133908222, 9948466111 నంబర్లను సంప్రదించవచ్చు.

# పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షునిగా గాజుల చెన్నయ్య



● **28 ఓట్ల మెజారిటీతో విజయం కైవసం**

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 27**

స్థానిక సిపిఐ కొమెరా వీరాస్వామి భవన్ లో, ఆదివారం జరిగిన పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ ఎన్నికల్లో, గాజుల చెన్నయ్య సమీప ప్రత్యర్థి ఎస్ఎండి భాష పై 28 ఓట్ల మెజారిటీతో విజయం సాధించినట్లు, రిటర్నింగ్ అధికారులు విష్ణు మునకల అప్పారావు, పగడాల సుధాకర్, మిద్దెపోగు బాబురావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం 157 ఓట్లకు గాను 139 ఓట్లు పోలైనట్టు తెలిపారు. ప్రతి 2 సంవత్సరములకు ఒకసారి ఎన్నిక జరుగుతుందన్నారు. ఇప్పటికి వరుసగా 7 సార్లు గాజుల చెన్నయ్య గెలుపొందినట్టు వారు పేర్కొన్నారు. గెలుపొందిన గాజుల చెన్నయ్యను సిపిఐ ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి ఘనంగా అభినందించారు. అనంతరం గాజుల చెన్నయ్య మాట్లాడుతూ, కార్మికులకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్మికులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో పాటు, తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కొన్ని ప్రత్యేక పథకాలను కార్మికుల సంక్షేమం కోసం యూనియన్ నుండి అందజేయడం జరుగుతుందన్నారు. తన విజయానికి సహకరించిన కార్మికులు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గాజుల చెన్నయ్యను పూలమాలలతో ఘనంగా అభినందించారు. కార్యక్రమంలో బత్తుల వెంకటేశ్వర్లు, బత్తిన వెంకటేశ్వర్లు, బత్తుల వెంకటస్వామి, యు. పుల్లారావు, ఓర్స్ విజయ్ కుమార్, ఉప్పుతోళ్ల అంజి, ఉప్పుతోళ్ల దుర్గారావు, మహంకాళి కొండలు, కొమెరా పెద శ్రీను, షేక్ మౌలాలి, మణికంఠ, నాగరాజు, షేక్ ముస్తఫా, సంచుల శ్రీను, ఎం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సభకు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు మహేష్ యాదవ్



**వెల్దండ,ఏప్రిల్, 28(జనసముద్రం న్యూస్)**

కడ్తాల్ మండల పరిధిలోని ఎక్వాయిపల్లి గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ జెండాను జెనిగల మహేష్ యాదవ్ ఆవిష్క రించారు,బీఆర్ఎస్ పార్టీ ఏర్పాడీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మహేష్ యాదవ్ మాట్లాడుతూ వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభకు గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్తు న్నామని అన్నారు,అలాగే 25వ వసంతంలోకి టిఆర్ఎస్ పార్టీ అడుగు పెడుతున్న సందర్భంగా బిఆర్ఎస్ సభతో 15 రోజులుగా రాష్ట్రంలో పండుగ వాతావరణం ఏర్పడిందని అన్నారు, కెసిఆర్ ప్రసంగం వినేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఉన్నారని సందర్భంగా తెలిపారు,అలాగే రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో మండలంలోని ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు లక్ష్మణ్,ఆంజనేయులు,రాకేష్ చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులలో కాంగ్రెస్ నాయకుల చేతివాటం

● **ఒక్కొక్క లబ్ధిదారునీ నుండి డబ్బులు తీసుకున్నారంటూ ఆరోపణ**




**జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి ఏప్రిల్ 27**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో కాంగ్రెస్ నాయకుల చేతివాటం ఉందని హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లె గ్రామానికి చెందిన గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒక్కొక్క లబ్ధిదారు నుంచి లక్ష రూపాయలు తీసుకొని ఎంపిక చేసినట్టు ఇండ్ల లబ్ధిదాల ఎంపిక లో పేర్లు రానివారు ఆరోపణ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదోనికి అన్యాయం జరగద్దని, ప్రతి పేదవానికి ఇంటికల కల లాగానే మిగిలిపోవద్దని ఈ పథకం ప్రవేశ పెట్టింది .కానీ లబ్ధిదారుల ఎంపికలో ఇలా చేతివాటం ప్రదర్శిస్తే పేదోనికి న్యాయం ఎలా జరుగుతుందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. దీనిపై వెంటనే హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు స్పందించి అతి పేదోనికి న్యాయం జరిగేలా కృషి చేయాలని పెద్ద పాప పల్లె గ్రామస్తులు కోరుతున్నారు